
Certified Mutual Fund Distributor & Financial Consultant



RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:
- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation

RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

అక్టోబర్ : 25 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 254

## ఆక్రమణలు వారం లోగా తొలగించాల్సి ఉందే






**- సబ్ కలెక్టర్ త్రివినాగ్**

అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 24)నిబంధనలు అతిక్రమించి రోడ్ల వెంట అక్రమంగా నిర్మించిన వాటిని వారం రోజుల్లో తొలగించాలని మార్కాపురం సబ్ కలెక్టర్ త్రివినాగ్ ఆదేశించారు. పట్టణం లోని పలు ప్రధాన వీధుల్లో నిబంధనలకు విరుద్ధంగా రహదారి పైకి నిర్మించిన ఆక్రమణలను ఆయన గురువారం పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు, సిఐ సుబ్బారావు, ఎస్ఐ సైదు బాబు లతో కలిసి ప్రధాన వీధుల్లో ఆక్రమణలు గుర్తించారు.ఎక్కడ వరకు ఆక్రమణలుతొలగించాలనే దానిపై మార్కింగ్ ఇచ్చారు. సైడు కాలువలు దాటి నిర్మించిన అక్రమ కట్టడాలను వారం రోజుల్లో తొలగించాలని ఈ సందర్భంగా ఆదేశించారు.

## వాకా వారి దశ దిన కర్మ లో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్నిన్యూస్,మార్కాపురం(అక్టోబర్24): మర్రిపూడి ఎంపిపి వాకా వెంకట రెడ్డి తల్లి పెద్ద కోటమ్మ దశ దిన కర్మ కార్యక్రమంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటమ్మ చిత్రపటానికి అన్నా రాంబాబు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నా రాంబాబు తో పాటు నాయకులు సాయి రాజేశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్య కుమార్ కు సమస్యలు వివరించిన వైద్యుల అసోసియేషన్

అగ్ని న్యూస్,అమరావతి (అక్టోబర్ 24): వైద్యుల సమస్యల గురించి ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కు, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పద్మావతి కి వైద్యుల అసోసియేషన్ యూనియన్ ప్రకాశం జిల్లా

2లో




## మేము అనుకుంటే

# మీరు వ్యాపారాలు చేసి ఉండేవారా?

**- వైకాపా నాయకులు**



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 24): నియోజకవర్గంలో కొందరు నాయకులు దశాబ్దాలుగా అక్రమ వ్యాపారాలు చేస్తూనే ఉన్నారని ఇప్పుడు మీరు చేస్తున్న విధంగా మేము వాటిని అమలు చేస్తే అసలు వ్యాపారాలు చేసి ఉండేవారా అని వైఎస్ఆర్సిపి నాయకులు అన్నారు. గత కొద్ది రోజులుగా ఎర్రగొండపాలెం శాసన సభ్యుల పై అసలు హోదా లేని వారు సైతం అనుచిత వ్యాఖ్యలు చేస్తూ గుర్తింపు పొందాలని ప్రయత్నిస్తున్నారని అటువంటి వారు తమ పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడారు. మేము అక్రమ వ్యాపారాలు చేయడంలేదు అంటూ ప్రెస్ మీట్ లు పెట్టిన ద్వితీయ శ్రేణి నాయకులు ఇప్పుడు ఎక్కడ అని ప్రశ్నించారు. అధికారం చేపట్టిన వెంటనే నియోజక వర్గంలోని పేదల ఉసురు పోసుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. దశాబ్దాలుగా బాధ్యులుగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్లను తొలగించి వాటిని అమ్ముకున్న నాయకులు ఎవరో నియోజకవర్గ ప్రజలకు తెలిసిన విషయమే అన్నారు. కేవలం నెల రోజులలో మూడుసార్లు కూటమి నాయకులు అమ్ముతున్న రేషన్ బియ్యాన్ని సాక్షాత్తు సబ్ కలెక్టర్ పట్టుకున్న విషయాన్ని ప్రజలు ఎవరు మరవరని అన్నారు. దేవరాజు గట్టు వద్ద అక్రమ బియ్యము పోలీసులు అడ్డగిస్తే దూషించిన ఘనత తిరిగి కాళ్లా, వేళ్లా బడిన పరిస్థితి నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అన్నారు. తమ నాయకుడు ఎన్నికలకు కేవలం ఐదు నెలల ముందు మాత్రమే నియోజకవర్గ బాధ్యతలు స్వీకరించారని, నియోజకవర్గ ప్రజల మన్ననులను పొందారని మా పార్టీలో ఎటువంటి వర్గ విభేదాలు లేవని అందరం కలిసికట్టుగానే ఉన్నామన్నారు. మరి ఓటమి చెందిన మీ ఇంచార్జ్ మూడు సంవత్సరాల నుండి నియోజకవర్గంలో ఉన్నారని ఆయన సమయంలో పార్టీ గుర్తుకు నాటి నుండి ఉన్న ఒక సామాజిక వర్గాన్ని పూర్తిగా దూరం చేసిన ఘనత ఆయనకు మాత్రమే దక్కిందన్నారు. తన చుట్టూ ఒక కోటరి ఏర్పాటు చేసుకొని ముడుపులు ఇచ్చిన వారికే పనులు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నది ఎవరు అందరికీ తెలిసిన విషయమే అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే నియోజకవర్గంలో గత ఐదేళ్లలో ఉన్న ఏ ఒక్క అధికారి చిరుద్యోగులు ఇక్కడ పని చేయకూడదని దానికి నాయకులు చేసిన హంగామా ప్రజలందరికీ తెలిసిందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను రాజ్యాంగ నిబంధనల మేరకు గెలుపొందిన శాసనసభ్యులకు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులకు అధికారులు పాటించవలసి ఉంటుంది. కానీ ఇంచార్జ్ మాత్రం ప్రభుత్వ కార్యక్రమాలకుసైతం గెలిచిన వారిని దూరం పెట్టాలని అధికారులను భయాందోళనలకు గురి చేయటం ఆయన పనితీరుకు నిదర్శనంగా మారిందన్నారు. జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి మాట్లాడుతూ అధికారం చేపట్టిన వెంటనే కూటమికి చెందిన ద్వితీయ,తృతీయ శ్రేణి నాయకులు

2లో

## మంత్రి సత్య కుమార్ కు సమస్యలు వివరించిన వైద్యుల అసోసియేషన్

**మొదటి పేజి తరువాయి**

అధ్యక్షుడు డాక్టర్ కాటమాల రాహుల్, ఇతర వైద్యులు గురువారం కలిసి వివరించారు.సమస్యలపై మెమోరండం అందచేశారు. వైద్యుల సమస్యలపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి సత్య కుమార్ హామీ ఇచ్చారు.

## టిడ్కో చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన ఇమ్మడి కాశీనాథ్



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 24): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడ్కో చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన వేములపాటి అజయ్ కుమార్ కు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ శుభాకాంక్షలు తెలిపారు. కాశీనాథ్ గురువారం, అజయ్ ని కలిసి అభినందనలు తెలిపారు.

## విద్యుత్ కార్యాలయంలో కామేశ్వరరావు జయంతి



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 24): విద్యుత్ కార్యాలయం ఆవరణలో కార్మిక రత్న ఎస్ ఏ ఎస్ కామేశ్వరరావు  జయంతిని  పురస్కరించుకుని గురువారం విద్యుత్ కార్మికులు వారి ప్రాణ తాగాన్ని స్మరించుకుని వారి కాంస్య విగ్రహానికి పూలమాలలతో అలంకరించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కందుల రోహిత్ రెడ్డి అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సంఘాల సీనియర్ నాయకులు తాడిపత్రి చంద్రశేఖర్ రెడ్డి, ఎం రామారావు, కందుల వెంకట రమణారెడ్డి, జోసఫ్, కనిగిరి వేణు గోపాల్ లు పాల్గొని నివాళులు అర్పించారు.

## మేము అనుకుంటే మీరు వ్యాపారాలు చేసి ఉండేవారా?

**మొదటి పేజి తరువాయి**

ఇది ఏదో పరమావధిగా భావిస్తూ నియోజకవర్గ ప్రజలను అధికారులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని వారి పద్ధతులు మార్చుకోవాలని తెలిపారు. మా పార్టీలో ఎటువంటి గ్రూపులు లేవని తమకు ఓకే నాయకుడని, మీరు గ్రూపులతో ఒకరినొకరు ఇబ్బందులకు గురి చేసుకుంటున్నారని అన్నారు. మిల్లంపల్లి పంచాయతీలో  మీ పార్టీకి చెందిన నాయకుడే ప్రజల అవసరార్థం త్రాగు నీటిని ఉచితంగా అందజేస్తుంటే ట్యాంకర్ పై డాక్టర్ మన్నే  రవీంద్ర ఫోటో ఉందని నీటిలో పురుగుల మందు కలిపిన సంస్కారం మీది అన్నారు. తప్పులు మొత్తం మీరు చేస్తూ దొంగే దొంగ అన్న రీతిలో తమ నాయకుడు మీ అక్రమ వ్యాపారాలను వెలుగులోకి తెస్తున్నారని చౌకబారు దిగజారుడు రాజకీయాలు మీకు మాత్రమే చెల్లిందన్నారు. ఇప్పటికే నియోజకవర్గ ప్రజల ఉసురు పోసుకొని ఉన్నారని క్రింది స్థాయి ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇదే పద్ధతి కొనసాగితే ప్రజలు రోడ్లపైకి వచ్చి వీధి పోరాటాలు చేయవలసిన అగత్యం నెలకొందన్నారు. ప్రోటోకాల్ పాటించడంలో పూర్తిగా విఫలమైన విషయాన్నిగవర్నర్ కు, శాసనసభ స్పీకర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మాజీ ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోఇరువురు నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలను పంచలూడదీసి కొడతామంటూ ప్రగల్బాలు పలుకుతున్నారని వారు పద్ధతులకు మార్చుకోవాలన్నారు. ఈ మాటలంటున్న నాయకుడే అతని టింబర్ డిపోను కాపాడు కోవడానికి మాజీ మంత్రి  సురేష్  ఇంటి చుట్టూ ఎన్నిప్రదక్షిణ చేశారో వీడియోల తో సాక్ష్యం ఉందన్నారు. పట్టణానికి దూరంగా ఉండవలసిన టింబర్ డిపోను  పట్టణంలో ఏర్పాటు చేయడమే కాక పరిమితికి మించి అక్రమ కలప ను కొనుగోలు చేస్తూ  ఉన్న విషయం అందరికీ తెలుసు అన్నారు. అదే పార్టీకి చెందిన  నాయకులను ఇబ్బందులకు గురి చేస్తూ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసిన ఎవరైనా మరుస్తారా అంటూ ఆయన ప్రశ్నించారు. అధికారికంగా నిబంధనల మేరకు తాను స్థలాలను కొనుగోలు చేస్తే తన అనుకూల పత్రికలలో నకిలీ వార్తలను ప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో పుల్లలచెరువు మండలంలో ఒక  కమ్మ  సామాజిక వర్గానికి  వ్యక్తి పొలాన్ని ఆక్రమించుకుని అతని చావుకు కారణమైన  నాయకుడు ఎవరు తెలుస్తుందన్నారు. అతనికున్న పొలాన్ని ఆక్రమించు కొనడంతో అతను మనస్థాపంతో మృతి చెందాడని  అతని కుమారుడు నంద్యాలలో హోటల్లో సర్వర్గా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకున్న పొలాల్లో ఆక్రమణలు జరిగాయని స్మశాన స్థలాన్ని ఆక్రమించుకున్నానని నిరాదార ఆరోపణలు  చేస్తున్నారని  మీకు దమ్ము ధైర్యం ఉంటే అధికార పక్షాన మీరే ఉన్నారునిర్వహించుకోవాలని ఆయన కోరారు. మా పార్టీకి చెందిన 20 మంది నాయకులపై అక్రమ కేసులు నమోదు చేస్తామని అంటున్నారని  అధికారులు ఎవరూ ఎవరికిచుట్టాలు కాదని గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. తమ నాయకుడి పై అనుచిత వ్యాఖ్యలు  చేసిన తమ పార్టీ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేసిన భవిష్యత్తులో తీవ్రంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చేదురి విజయ భాస్కర్,  మండల కన్వీనర్ కొప్పర్తి చిన ఓబులరెడ్డి, నాయకులు ఉమాపతి రెడ్డి,  కృష్ణారెడ్డి, సయ్యద్ జబీబుల్లా, ఐదు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఈ మందు తాగు.. ఆ మందు వేసుకో..!




అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 24): పట్టణం లోనీ వెంకటేశ్వర థియేటర్ సమీపంలో సిబియం హాస్పిటల్ ప్రక్కన మద్యం షాపు నిర్వహిస్తున్నారు. దీనివల్ల హాస్పిటల్ కి వచ్చే పేషెంట్లకు, కొంతమంది ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. ఈ వైన్ షాప్ కి విశేష మేమిటంటే ఇందులో పార్టనర్ గా ఒక డాక్టర్ ఉండడమే. ఆ డాక్టర్ కి తెలియదా హాస్పటల్ పక్కన వైన్ షాప్ నిర్వహించడం వల్ల ప్రజలు ఇబ్బందికి గురవుతారని, ఒకవైపు వైన్ షాప్ లో దొరికే మందు, మరోవైపు డాక్టర్లు ఇచ్చే మందులు రెండు ఒకే చోట ఉండడం విశేషం.

## రాష్టస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు రాయవరం విద్యార్థులు



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 24):కందుకూరు టిఆర్ఎస్ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన భాస్కర్ బాల్ ఎంపిక పోటీలలో రాయవరం కు చెందిన ఎం జె పి ఏ బి సి డబ్ల్యూ ఆర్ బాలికల పాఠశాల కు చెందిన విద్యార్థులు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ ఎస్ సునీత వ్యాయామ ఉపాధ్యాయు రాలు పి రమాదేవి లు తెలిపారు. ఎస్ జి ఎఫ్ ఐ లో భాగంగా అండర్ 17, 14 విభాగంలో బి రసూల్ బి గాయత్రి టీ గాయత్రి యు వెంకట దివ్య లో ఎంపికయ్యారని వీరు ఈనెల 26, 27, 28 తేదీలలో పశ్చిమగోదావరి జిల్లా మార్టేరు ఎస్ వి జి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారని వారు తెలిపారు. క్రీడాకారులకు ఆర్థికంగా పాఠశాల ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

## డిప్యూటీ తహసిల్దార్ ను సన్మానించిన వీఆర్వోలు




అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 24): మండలానికి డిప్యూటీ తహసిల్దార్ గా నియమితులైన షేక్ నాయబ్ రసూల్ ని వీఆర్ఏ ల సంఘం జిల్లా అధ్యక్షులు ఓర్సు ఆంజనేయులు అధ్యక్షతన డిటిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. సన్మానించిన వారిలో మండల అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసులు, తాలూకా సెక్రటరీ శంకు అల్లూరయ్య రామయ్య, హిమాంబి, భూలక్ష్మి, లక్ష్మి హనుమంతు మొదలైన వారు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 24): పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా యర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్,ఎస్సై చౌడయ్యల ఆధ్వర్యంలో పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సైబర్ నేరాలను నిరోధించడం ఎలా అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని, వారిలో నైపుణ్యం పెంపొందించేందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



అగ్నిన్యూస్,రాచర్ల(అక్టోబర్24): పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా రాచర్ల మండలం స్పందన స్కూల్ లో గిద్దలూరు రూరల్ సిఐ రామ కోటయ్య పర్యవేక్షణ లో రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు విద్యార్థులకి వ్యాస రచన పోటీలు నిర్వహించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## దేవరాజు గట్టు లో వాహనాలు తనిఖీ



అగ్ని. న్యూస్,పెద్దారవీడు (అక్టోబర్ 24): మండలంలోని దేవరాజుగట్టు జాతీయ రహదారిపై వాహనాలను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని వాహనాలకు కాంపౌండింగ్ ఫీజు, పన్ను, జరిమానా రూపంలో వసూలు చేశారు. మాధవరావు మాట్లాడుతూ వాహన యజమానులు, పన్నును సకాలంలో చెల్లించి అధిక పెనాల్టీల నుంచి మినహాయింపు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు నాయక్





అగ్ని న్యూస్,కొమరోలు (అక్టోబర్ 24): రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని పోలీస్ వాహనంలో గిద్దలూరు వైద్యశాలకు తీసుకువెళ్లి కొమరోలు సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు నాయక్ మానవత్వం చాటుకున్నారు. మండల పరిధిలోని అలసందలపల్లి గ్రామం వద్ద గురువారం రాత్రి 7 గంటలకు రోడ్డు పక్కన వాకింగ్ చేస్తున్న వ్యక్తిని ద్విచక్ర వాహనంలో వస్తున్న మరో వ్యక్తి ఢీకొట్టడంతో వాకింగ్ చేస్తున్న వ్యక్తి కాలు విరిగి రోధిస్తుండగా అటువైపుగా వెళ్తున్న కొమరోలు సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్ల నాయక్ వాహనాన్ని ఆపి కాలు విరగొట్టుకున్న వ్యక్తిని పోలీసు వాహనం లో ఎక్కించుకొని గిద్దలూరు డి జె ఆర్ హాస్పిటల్ కు తరలించి అక్కడ వైద్య సేవలను అందించే ఏర్పాటు చేశారు. పోలీసు వాహనంలో ప్రమాదం జరిగిన వ్యక్తిని వెంటనే తీసుకువెళ్లిన సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్ల నాయక్ ను అక్కడ ప్రజలు అభినందించారు.

## భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత



అగ్నిన్యూస్,మార్కాపురం(అక్టోబర్24): గతవారం ఎస్వీకేపి కాలేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన పదవ వార్డు నివాసితుడు,తెలుగు దేశం పార్టీ క్రియాశీలక కార్యకర్త అయిన కూరపాటి రాజశేఖర్ (శామ్యూల్) కుటుంబం కు మార్కాపురం పట్టణానికి చెందిన హైదరాబాద్ లోని పలు సంస్థల అధిపతి అయిన సంతోష్ మూడు మాల తరపున ఆ సంస్థ ప్రతినిధి శ్యాం కుమార్ లక్ష రూపాయలను అందచేశారు.గురువారం జరిగిన శామ్యూల్ సంస్మరణ సభలో లక్ష రూపాయల పోస్ట్ ఆఫీస్ ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్లను మృతుడిహా కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి శ్యాం కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాద మృతుడిహాకుటుంబ సహాయార్థం స్థానిక శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈ ఆర్థిక సహాయం భాదిత కుటుంబానికి అంద చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జెస్సీ బాబు, ఫ్రాంక్లిన్ నందిగం, వినయ్ దారివేముల, పాస్టర్ ఆంధ్రూస్,హా జాన్ డేవిడ్, నాగరాజు బందెల, ఏసేబు, మిత్రులు మరియు బంధువులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఎస్ఎస్టీ ఉత్పత్తుల మార్కెట్ పరిశీలించిన కందుల





అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 24) : మెప్మా ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేసిన వస్త్ర, ఆభరణ, తదితర నాలుగు రకాల ఉత్పత్తులను మున్సిపల్ ఆఫీస్ పక్కన ఉన్న మెప్మా కార్యాలయం లో అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయ సంఘ సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులు బాగున్నాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన స్వయం సహాయక సంఘాలు ఇంకా బలపడాలని, ఇంకా ఉత్పత్తులు, మార్కెటింగ్ సదుపాయాలు మెరుగు పరచు కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళా మార్ట్ లో కూడా ప్రాఫిట్ రావాలంటే సిటీస్లో పర్చేజ్ చేసి మార్కాపురం మహిళా మార్ట్ లో సేల్ చేస్తే మెరుగైన లాభాలు వస్తాయని సూచించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు మాట్లాడుతూ అల్లికలుబుట్టలు బాగున్నాయని ఇటువంటి అల్లికలు ఇప్పుడు మళ్లీ కొత్తగా వస్తున్నాయని ఇవి బాగున్నాయని వీటికి కూడా మార్కెట్ సదుపాయాలు మెరుగు పరచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.అర్బన్ మార్కెట్లో ఈ నాలుగు రకాల ఉత్పత్తులకు సంబంధించి రోల్డ్ గోల్డ్, చేతి అల్లికలు, బుట్టలు, వస్త్ర వ్యాపారానికి మహిళలకు సంబంధించిన వస్తువులు బొమ్మలు కుండలు, మొదలగు రకాలైనటువంటి వస్తువులు తయారు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి టి ఎల్ ఎఫ్ అధ్యక్షురాలు డి.రమణమ్మ, మెప్మా సీ.ఎం.ఎం. కే .ఏలీషా బాబు ,కౌన్సిలర్ నాలి కొండయ్య సి .ఓ .లు కటాక్షం ,సుభాని, డీ.ఈ.ఓ రెహమాన్, ఆర్పీలు, స్వయం సహాయ సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# వసతి గృహాలను తనిఖీ చేసిన ఇన్చార్జి ఎంపీడీవో

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 24): జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా మార్కాపురం మండల పరిధిలోని ఎస్సీ, బీసీ ,కస్తూరిబా, సోషల్ వెల్ఫేరు హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మార్కాపురం స్పెషల్ ఆఫీసర్, ఇన్చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై. భాగ్యవతి తనిఖీ చేశారు.గజ్జలకొండ ఎస్సి హాస్టల్, మిట్టమీదపల్లి మోడల్ స్కూల్, రాయవరం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కస్తూరిబా బాలికల హాస్టల్, బీసీ హాస్టల్ లను తనిఖీ చేశారు. హాస్టల్ వార్డెన్ లకు పిల్లల మౌలిక సదుపాయాలను అన్నిటిని కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తారని తెలిపారు. వారి వెంట ఎంఈఓ 2 శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి హర్ష కుమార్ ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు



అగ్ని న్యూస్,కొమరోలు (అక్టోబర్ 24): అలసందల పల్లె క్రాస్ రోడ్డు వద్ద గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది.వాకింగ్ చేస్తున్న వ్యక్తులను బైక్ తో ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో అలసందల పల్లి గ్రామానికి చెందిన మింగి నాగేశ్వరావు అనే వ్యక్తి కి కాలు విరగగా, మిగతా వారికి గాయాలయ్యాయి.

# బుడగ జంగాల కాలనీలో అధ్వాన్నంగా పారిశుధ్యం



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 24): పట్టణంలోని నల్లబండ బజార్ లో గల బుడగ జంగాల కాలనీలో పారిశుద్ధ్య వైఫల్యం కనిపిస్తుంది. ఇటీవల కురిసిన వర్షాలకురోడ్లు లేక వర్షపు నీరు రోడ్లపై అలాగే నిల్వ ఉంది. డ్రైనేజీ కాలువలు లేక రోడ్లపై మురుగునీరు ఉండడం వలన పందుల స్వైర విహారం , దోమల బెడద చిన్నారులు ప్రజలు రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించాలని కాలనీ ప్రజలు వేడుకుంటున్నారు.



## అక్రమంగా నిల్వ ఉంచిన బాణాసంచా స్వాదీనం - ఒకరి అరెస్టు




అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 24): మార్కాపురం పట్టణంలోని వివేకానంద స్కూల్ సమీపంలోని భారత్ పంక్షన్ హాల్ వద్ద అనుమతి లేకుండా నిల్వ ఉంచిన సుమారు రూ.3 లక్షల విలువ చేసే బాణాసంచాను పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. మండలం లోని అమ్మవారిపల్లె గ్రామానికి చెందిన పోలెబోయిన వెంకటేశ్వర్లు ఈ అక్రమ నిల్వల యజమాని గా గుర్తించి అతనిని అరెస్టు చేశామని ఎస్ఐ సైదు బాబు తెలిపారు.దాడులలో సిఐ సుబ్బారావు, పోలీసులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 24):మండల మైనార్టీ మోర్చా అధ్యక్షులు బాషా ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నందు బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు,ఆఫీసు ఇంచార్జి సురేష్, ఎస్సీ సెల్ నాగరాజు, దివ్యాంగుల సంఘం అధ్యక్షులు హరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే తీవ్ర చర్యలు




అగ్ని న్యూస్, ఒంగోలు (అక్టోబర్ 24):జిల్లాలో శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని,అల్లర్లు, గొడవలను ప్రేరేపితం చేసి, అశాంతిని సృష్టిస్తే ఉపేక్షించేది లేదనిజిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ స్పష్టం చేశారు. కురిచేడు మండలం, దేకనకొండ గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహం ఊరేగింపు సమయంలో ఇరు వర్గాలకు చెందినవారు మారణాయుధాలతో ఒకరిపై ఒకరు దాడికి పాల్పడి హత్యాయత్నం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కురిచేడు పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేసి వారిని జైలుకు పంపడం జరిగింది. బెయిల్ పై బయటకు వచ్చిన 51మందికి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ దామోదర్ కౌన్సిలింగ్ నిర్వహించారు



# మంత్రి గొట్టిపాటి క్యాంప్ ఆఫీస్ లో జిల్లా అభివృద్ధి సమావేశం



(అగ్ని ప్రతినిధి, అమరావతి)ఉమ్మడి ప్రకాశం జిల్లా అభివృద్ధి సమావేశం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ క్యాంపు ఆఫీసు లో నిర్వహించారు.గురువారం జరిగిన సమావేశంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యే లు, ఇన్చార్జి లు పాల్గొన్నారు. దర్శి లో  అసంపూర్తిగా ఉన్న త్రాగు సాగినీటి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు సహకరించాలని దర్శి నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. దొనకొండలో పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కేంద్ర పౌర విమానా ధ్యాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించారని అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సహకారం అందించాలని కోరారు. దొనకొండలో వలసలను నివారించేందుకు పారిశ్రామిక అభివృద్ధి ఎంతైనా అవసరమని, మన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా మంత్రులు సహకరించాలని కోరారు.  జిల్లా లోని దామచర్ల సత్య, నూకసాని బాలాజీ, పిల్లి మాణిక్యాలరావు, లంక దినకర్లకు రాష్ట్రస్థాయి వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు గా నియమించినందుకు  ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేసినారు.అలాగే సదరు చైర్మన్ లకు అభినందనలు తెలియజేసినారు. అలాగే ఈ నెల 29 న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో వెలుగొండ ప్రాజెక్టును సందర్శించి పురోగతి పనులపై చర్చించుటకు సమావేశం లో నిర్ణయించినారు. అదేవిధంగా గుండ్లకమ్మ, ఇతర నీటిపారుదల ప్రాజెక్టులపై చర్చించుటకు, సాగునీటి సంఘాలు మరియు సహకార పరపతి సంఘాలకు  ఎన్నికలు నిర్వహించుట గురించి చర్చించినారు.ఈ సమావేశం లో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు,కనిగిరి ఎమ్మెల్యే  ఉగ్ర నరసింహారెడ్డి,గిద్దలూరు ఎమ్మెల్యే  ముత్తుముల అశోక్ రెడ్డి , మార్కాపురం ఎమ్మెల్యే  కందుల నారాయణరెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ,  ఎర్రగొండపాలెం ఇన్చార్జి గూడూరు ఎలక్షన్ బాబు, మారిటైమ్ బోర్డు చైర్మన్ సత్యా, పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి ప్రతినిధి బెజవాడ సురేష్ రెడ్డి, ఒంగోలు జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ పాల్గొన్నారు.




## తక్కువ పెట్టుబడి.
## ఎక్కువ భూమి..
## అత్యధిక ఆదాయం...

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

V GROW DEVELOPERS

# సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



## సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
## మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయండి



**కంపెనీ డైరెక్టర్స్**
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

మరింత సమాచారం కొరకు సంప్రదించండి
**+91 9111 822 822**

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)